క్లుప్తంగా

'ఆయిల్ పామ్'లో అంతర పంటలు మేలు



అంతర పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్

పెన్‌పహాడ్: ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేసుకోవడం వల్ల చాలా మేలు జరుగుతుందని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం పెన్‌పహాడ్ మండలం సింగారెడ్డిపాలెం, అనంతారం గ్రామాల్లో ఆయిల్ పామ్ తోటలను సందర్శించి మాట్లాడారు. రైతులు ఆయిల్‌పామ్ తోటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టికల్చర్ అధికారి నాగయ్య, హార్టికల్చర్ హెచ్‌టడీ మహేష్, ఏఓ శేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మీనాక్షి నటరాజన్ నియామకంపై హర్షం

అర్వపల్లి : కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు, రేఖ చారిటబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ హర్షం వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణకు మహిళా నాయకురాలు నటరాజన్‌ను అధిష్టానం నియమించి మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు. ఆమె నియామకం కాంగ్రెస్‌కు శుభ సూచికమని చెప్పారు.

సుధాకర్ పీవీసీ ఆధ్వర్యంలో పోలీసులకు భోజనం



పోలీసులకు భోజనం పెడుతున్న డీఎస్పీ

చివ్వెంల : సూర్యాపేట పీవీసీ కంపెనీ సేవలు అభినందనీయం అని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. శనివారం దురాజ్‌పల్లి శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరకు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సుధాకర్ పీవీసీ ఆధ్వర్యంలో భోజనం అందజేశారు. గత ఏడు జాతరల నుంచి భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జాతర జరిగే ఆరు రోజులకు గాను ప్రతిరోజు 2500 మందికి భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, పీవీసీ ప్రొడక్ట్స్ సెల్స్ సీనియర్ మేనేజర్ కేసీ మోహన్, ఎస్‌ఐలు మహేశ్వర్, కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితా విడుదల

అర్వపల్లి : జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మండలంలో పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితాను శనివారం ఎంపీడీఓ టి. గోపి మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, సీఈఓ సంతోష, రాములు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్ : రైతులు పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, యర్రంశెట్టి కిరణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మహ్మదాపురంలో ఎస్‌ఎంఎఫ్‌జీ హౌజింగ్ ఫైనాన్స్ సహకారంతో పశు ఆరోగ్య, పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా 63 గేదెలను పరీక్షించి వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో పొనుగోడు వైద్యాధికారి శ్రీకాంత్, గోపాలమిత్రలు సైదులు, అలీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సువెన్ కంపెనీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట : శ్రీ లింగమంతుల జాతరకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం సువెన్ కంపెనీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. శనివారం జాతీయ రహదారిపై సువెన్ కంపెనీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. చలివేంద్రాన్ని జాతరకు వచ్చే భక్తులు సద్వినియోం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్‌ఐ మహేష్, సువెన్ ఫార్మా ఫ్యాక్టరీ మేనేజర్స్ వెంకటరమణ, ఆర్‌వీ రమణ, పీవీ రమణ, ఎమ్ వెంకటరమణ, డీవీ శేషగిరి, శ్రీనివాసరావు, రాంబాబు, దుస్సా సైదులు, మహేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా అభివృద్ధి పనులు

- పీఎంశ్రీ నిధులతో అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పలు నిర్మాణాలు
- కిచెన్ గార్డెన్, ఎకో క్లబ్, వర్మి కంపోస్ట్ ఏర్పాటు



అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఎంశ్రీ నిధులతో నిర్మించిన కిచెన్ గార్డెన్



ఏర్పాటైన క్రీడామైదానం



వర్మి కంపోస్ట్ కోసం ఏర్పాట్లు..

అర్వపల్లి : పీఎంశ్రీ పథకానికి ఎంపికైన అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ముఖ్యంగా మౌలిక వసతులు కల్పిస్తున్నారు. దీనికి తోడు కిచెన్ గార్డెన్, ఎకో క్లబ్ అండ్ ఎర్త్ సేవ్, వర్మి కంపోస్ట్, క్రీడా మైదానం వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే పాఠశాలలో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేశారు. పోషకాహార తోట నిర్మాణం చేపట్టారు. ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వర్మి కంపోస్ట్ కోసం షెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

కొనసాగుతున్న పనులు..

కూరగాయలు, పూల మొక్కలు పెంచడానికి కిచెన్ గార్డెన్ నిర్మించారు. ఇందులో పూల మొక్కలు, కూరగాయల విత్తనాలు నాటే పనులు ప్రారంభించారు. అలాగే పాఠశాలలో దొరికే ఆకులతో ఎరువులు తయారుచేయడానికి వర్మి కంపోస్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాల మైదానంలో ప్రత్యేకంగా చెత్తను పెంచడానికి ఏకో క్లబ్ అండ్ ఎర్త్‌సేవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా ఇప్పటికే విహారయాత్రకు విద్యార్థులను తీసుకెళ్లారు. అలాగే పాఠశాలలో స్కూల్ సేఫ్టీ, కల్చరల్, స్కూల్ డే, క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. రాబోయే రోజులలో పీఎం శ్రీ పథకం కింద విద్యార్థులకు శుద్ధమైన తాగు నీరు, ప్రయోగశాలలు, డిజిటల్ గ్రంథాలయం, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు.

పీఎంశ్రీ పథకంతో ప్రయోజనం



పీఎంశ్రీ పథకంతో పాఠశాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇప్పటికే పిల్లలందరిని విజ్ఞానయాత్రకు తీసుకెళ్లాం. కిచెన్ గార్డెన్, ఎకో క్లబ్, వర్మి కంపోస్ట్ పనులు జరుగుతున్నాయి. క్రీడా మైదానం అభివృద్ధి పనులు కూడా పూర్తి చేశాం. ఇంకా అదనంగా మరికొన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

- ఎం. విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు

ఆటో కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

భానుపురి : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి రూ.12వేలు చెల్లించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాంబాబు అన్నారు. శనివారం స్థానిక కొత్తబస్టాండ్ వద్ద రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కార్మికులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి, నాయకులు ఎర్రన్న, లింగయ్య, రాజు, విష్ణు, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీలక్ష్మీతిరుపతమ్మ జాతర



శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాములకు పూజలు చేస్తున్న భక్తులు



శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాములకు ప్రత్యేక పూజలు చేస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వామి జాతర కొనసాగుతోంది. శనివారం చెట్లముకుందాపురం గ్రామంలో దేవతామూర్తుల విగ్రహాలను ట్రాక్టర్లలో ఊరేగించారు. భక్తులు ప్రభబండ్లతో ఊరేగింపుగా దేవాలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జాతర సందర్భంగా చీదెళ్లలో ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ మహిళా కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ పోటీల్లో పలు జిల్లాల నుంచి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని తలబడ్డారు. మిడతనమెట్ల శివరాం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, రాజీవ్‌గాంధీ, బిజిగ గోపి, ఎడ్ల వెంకట్‌రెడ్డి, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, కీర్తి వెంకట్రావుగౌడ్, చింత రాంబాబు, గోపయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకొని మానసిక ప్రశాంతత పొందాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం చీదెళ్లలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూరరామ్మూర్తి, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, సూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గాయం కర్ణాకర్‌రెడ్డి, చింత రాంబాబు, కుందూరు వెంకట్‌రెడ్డి, యాట ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



చివ్వెంల : సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



భానుపురి : మాట్లాడుతున్న ఆర్డీఓ

భానుపురి : సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. శనివారం స్థానిక జీవీవీ ఫంక్షన్ హాల్‌లో ఆలిండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణయ్య, హరిశ్చంద్రప్రసాద్, లాల్‌నాయక్, ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, కోకన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, నాగునాయక్, అజయ్‌నాయక్, గుగులోతు హుస్సేన్ నాయక్, గోపినాయక్, లింగా, బాలునాయక్, చక్రునాయక్, ధారాసింగ్, ఇమాలాభాయి, స్వప్న, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : సూర్యాపేట పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం సూర్యాపేట గిరిజన న్యాయవాదుల ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దపుకు మల్లయ్య, బొమ్మ గాని శ్రీనివాస్, కుంట్ల ధర్మార్జున్, ధరావతు వీరేష్ నాయక్, ధరావతు రాజారాం నాయక్, మాంద్ర మల్లయ్య, బానోతు ప్రతాప్, మీసాల శ్రీనివాస్, రవీందర్, మురళీ, వాంకుడోతు రవి, ధరావతు శంకర్, నాగేశ్వర్‌రావు, శివ, బానోతు రవి పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో శనివారం సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు సుధాకర్‌నాయక్, రమావత్ లాలు, లక్ష్మణ్, రణధీర్, సుమన్, సురేష్, సోమన్న, రాజేష్, పందిరి సురేందర్, బందెల వెంకన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గిరిజనులతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. గిరిజనుల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు సంతు సేవాలాల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి గోవర్ధన్, బాలాజీ, భాస్కర్, అజయ్, రాంబాబు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో..



తుంగతుర్తి : దేవునిగుట్టతండాలో..

17న ఉచిత కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 17వ తేదీన సోమవారం వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సివిజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్‌కార్డులు వెంట తెచ్చుకోవాలని కోరారు.

కనుల పండువగా రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



ఉత్సవాలకు హాజరై మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అర్ధరాత్రి 12గంటలకు మొదలైన రథోత్సవం శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా రథంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఊరేగింపుగా స్థానిక వైజంక్షన్ వరకు తీసుకెళ్లి తిరిగి ఆలయానికి తీసుకొచ్చారు. రథోత్సవానికి ముందు ఆలయంలో సదస్యం కార్యక్రమం జరిపారు. కాగా రథోత్సవం సందర్భంగా హాస్యనటులు గడ్డం నవీన్ అలియాస్ జూనియర్ రాఘవేందర్‌రావు, వినోదినిల ఆధ్వర్యంలో హాస్యవల్లరి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఫోక్‌సింగర్స్ తేజుప్రియ, యాటసంధ్యల ఆధ్వర్యంలో ఆటపాట, డ్యాన్స్ ప్రోగ్రాం జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరై మాట్లాడారు. గత వైభవాన్ని తెచ్చేలా ఈసారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేవాలయ అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, మారోజు బ్రహ్మచారి, బైరబోయిన మహరాజు, సైదులు, రామలింగయ్య, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, కనుకు శ్రీనివాస్, నిద్ర సంపత్, ధర్మకర్తలు రాగి అనిల్, డి. కృష్ణమూర్తి, ప్రవీణ్, రేఖశ్రీధర్, నిమ్మల కుమార్, వెంకన్న, వెంకట్‌రెడ్డి, నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు, కోమటి సోమయ్య, జలేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడు పూజలు

అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిఏటా ఆలయ అభివృద్ధికి తన వంతుగా సాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, సతీష్‌రెడ్డి, శిగ నసీర్ గౌడ్, మేకల రాంబాబు, బింగి కృష్ణమూర్తి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

నాగారం : నాగారం మండల కేంద్రంలోని వర్ధమానుకోట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధుల, అధికారుల, ఉపాధ్యాయుల పాత్రలను పోషించి అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, దాతలు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సోనియా, ఉపాధ్యాయురాలు సౌజన్య, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జాతర వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పించాలి



మాట్లాడుతున్న బడుగుల లింగయ్య యాదవ్

చివ్వెంల : పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ కోరారు. శనివారం ఆయన చివ్వెంల మండలం దురాజ్‌పల్లిలోని శ్రీలింగమంతుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ప్రతివారం గట్టుకు వచ్చే భక్తుల విడిది కోసం ప్రత్యేక హాల్‌ను నిర్మించాలన్నారు. ఆయన వెంట కడారి సతీష్, మద్ది శ్రీనివాస్ యాదవ్, జాని తదితరులు ఉన్నారు.

ఎస్సారెస్పీ నీరిచ్చి పంటలు కాపాడాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : ఎస్సారెస్పీ ద్వారా రైతులకు సాగునీటిని నిరంతరాయంగా అందించి పంటలను కాపాడాలని శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ, కునుకుంట్ల సైదులు మాట్లాడారు. ఎస్సారెస్పీ నీటి ద్వారా చెరువులు, కుంటలు నింపాలని అన్నారు. నీరు సక్రమంగా రాకపోవడంతో రైతుల పొలాలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని తెలిపారు. వారబందీ విధానంలో విడుదల చేసే నీళ్ల కొన్ని ప్రాంతాలకే అందుతున్నాయని, మిగిలిన రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు డేగల వెంకటకృష్ణ, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు గునుగంటి శీను, పగిడి ఎల్లయ్య, బోయిన నాగయ్య, ములకలపల్లి నాగయ్య, గురువయ్య, శీను, సామ వెంకట్ రెడ్డి, దాసరి పరమేష్, మేకల వెంకన్న, సిలువేరు నరేష్, ఈదుల వీరయ్య, మల్సూర్ పాల్గొన్నారు.

ధర్మభిక్షం జీవితం.. ఆదర్శప్రాయం



నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శనివారం సూర్యాపేటలోని ఆ పార్టీ కార్యాలయలో ధర్మభిక్షం 103 జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం నవాబు రాక్షస పాలన, రజాకార్లు, భూస్వాములు, జమీందార్ల ఆగడాలను అంతమొందించేందుకు నిర్వహించిన ప్రజా పోరాటాలకు ధర్మభిక్షం నాయకత్వం వహించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు, జిల్లా సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, గీతపనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు, శంకర్, హుస్సేన్, అంతయ్య, లింగయ్య, మురళి, ప్రభాకర్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిగమించాలి



మాట్లాడుతున్న డీఐఈఓ పాండునాయక్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఆత్మకూర్ (ఎస్) : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిగమించాలని డీఐఈఓ పాండు నాయక్ అన్నారు. శనివారం నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ అండ్ ఫేర్‌వెల్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నెమ్మికల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గునగంటి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ యాదయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, మట్టపల్లి శ్రీశైలం, పూర్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల బహూకరణ

అర్వపల్లి : మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి గైగుళ్ల కృష్ణ–నవ్య దంపతులు శనివారం 15 కుర్చీలను బహూకరించారు. కాగా వారి కూతురు యశస్వి ఈ కేంద్రంలో చదువుతుండటంతో ఆ చిన్నారి జన్మదినం సందర్భంగా కేంద్రంలో కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఖమ్మంపాటి ధనలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్యారంటీలు అమలు చేయాలి

తుంగతుర్తి : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలబోయిన కిరణ్, తడకమల్ల సంజీవ, జలగం లక్ష్మయ్య, రవీందర్, శ్రీను, సోములు, యూసఫ్, భిక్షం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దాతల సహకారం అభినందనీయం

పెన్‌పహాడ్ : పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని హెచ్‌ఎం పిండిగ నరసయ్య అన్నారు. దోసపహాడ్‌కు చెందిన దొంగరి సోమయ్య-వినోదమ్మల కుమారుడు దొంగరి ప్రభావతిశంకర్ రావు శనివారం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మోటార్ కొనుగోలుకు రూ. 30వేలు అందజేశారు. ఆ నగదును శనివారం హెచ్‌ఎంకు అందించారు.

బీజేపీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలి

తిరుమలగిరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని భారతీయ జనతా పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య కోరారు. శనివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వై.దీన్‌దయాళ్, మూల వెంకట్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వన నర్సరీల పరిశీలన

మద్దిరాల : వన నర్సరీలలో మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం చందుపట్ల, చిన్ననెమిల గ్రామాల్లోని వన నర్సరీలను, క్యాటిల్ షెడ్లను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఓ గుండు వెంకన్న, టీఏ అశోక్, పంచాయతీ కార్యదర్శి ఉమ పాల్గొన్నారు.

తాండ్ర కుమార్ జీవితం ఆదర్శం

పెన్‌పహాడ్ : తాండ్ర కుమార్ జీవితం భావితరాలకు ఆదర్శమని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి నజీర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో తాండ్ర కుమార్ వర్ధంతిని ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు సీతారాములు, గోప య్య, లక్ష్మక్క, విమలక్క, రాములు పాల్గొన్నారు.

వేరుశనగకు భలే డిమాండ్

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ పంటకు మంచి డిమాండ్ పలుకుతోంది. నెల రోజుల నుంచి రైతులు మార్కెట్‌లో అమ్ముకునేందుకు వేరుశనగను తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారులకు బదులు ప్రజలే చిల్లరగా కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాయను బట్టి కిలోకు రూ.60 నుంచి రూ.70 వరకు ధర పలుకుతోంది. మార్కెట్‌కు రైతులు తీసుకొచ్చిన వేరుశనగ కుప్పల వద్దకు ఉదయం నుంచే ప్రజలు భారీగా వస్తూ ఒక్కొక్కరూ 10 కిలోల నుంచి 50 కిలోల వరకు కొని తీసుకెళ్తున్నారు.

ఉగ్రదాడిలో అమరులైన జవాన్లను స్మరిస్తూ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

అర్వపల్లి : పుల్వామ ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటూ కాసర్లపహాడ్‌లో శుక్రవారం రాత్రి యువజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ జరిపి జవాన్ల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జానపాటి గోవర్ధన్, లొడంగి లింగరాజు, ఉప్పుల లింగరాజు, వెంకన్న, మచ్చ నర్సయ్య, మధు, అనిల్, ప్రవీణ్, కె. రాజు, రజాక్, షాహిద్, శ్రీశైలం, రమేష్, లింగరాజు, యాకస్వామి, సన్నీ, గణేష్, రాజేష్, చింటు, శ్రవణ్, శివమణి, నవీన్, శ్రీధర్ పాల్గొన్నారు.